# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

మంగళవారం, 05 నవంబర్ 2024




## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై దృష్టి కేంద్రీకరించాలి

- మిల్లర్లు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- సర్వే కేవలం సమాచార సేకరణకు మాత్రమే
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రభుత్వ ప్రాధాన్య పథకాల పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ


మిగతా 2లో..




# సర్వేకు ఉపాధ్యాయులు సిద్ధం!!

- మండలాల వారీగా ఉపాధ్యాయులకు శిక్షణ
- మూడు వారాల పాటు కొనసాగనున్న సర్వే
- సర్వే రోజుల్లో ఒంటిపూట బడులు..!

## కులగణన సర్వేలో జిల్లా నుంచి 2వేలకుపైగా టీచర్లు



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుంచి నిర్వహించ తలపెట్టనున్న కులగణన సర్వేకు ఉపాధ్యాయులను జిల్లా అధికారులు సమయాత్తం చేస్తున్నారు. ఈ కులగణన సర్వేకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలాని 72మండలాల్లో 2,670 పాఠశాలలు ఉండగా నల్లగొండ జిల్లాలో మాత్రమే 32 మండలాల్లో 1,483పాఠశాలలు,సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 612 పాఠశాలలు,యాదాద్రి జిల్లాలో 17మండలాల్లో 575 పాఠశాలలకు గాను నిడమనూరు మండల పరిధిలోని 34 ప్రాథమిక పాఠశాలలు 64మంది ఎస్జీటీ లు,5గురు హెచ్ ఎం లు 72మంది ,20మంది పంచాయతీ కార్యదర్శుల,మంది 94 ఉపాధ్యాయలు పాల్గొననున్నారు.మొత్తం మూడు వారాల పాటు ఈ సర్వే జరగనుంది. జిల్లా కలెక్టర్ నుంచి ఇప్పటికే వెళ్లిన ఉపాధ్యాయుల జాబితా ఆధారంగా ఎంఈవో లావూరి వెంకట్ లో నేతృత్వంలో వారికి పకడ్బందీగా శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ట్రైనింగ్ పూర్తి చేయగా.. నేడు మరో కొన్ని మండలాలకు చెందిన టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 5వ తేదీలోపు అన్ని శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసి.. 6వ తేదీన నుంచి జిల్లాలో 2,670 పాఠశాలలకు గాను నిడమనూరు మండల పరిధిలోని 34 ప్రాథమిక పాఠశాలలో నమోదు జరుగుతున్నది. మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు .



నిడమనూరు, నవంబర్ 04(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుంచి నిర్వహించ తలపెట్టనున్న కులగణన సర్వేకు ఉపాధ్యాయులను జిల్లా అధికారులు సమయాత్తం చేస్తున్నారు. ఈ కులగణన సర్వేకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలాని 72మండలాల్లో 2,670 పాఠశాలలు ఉండగా నల్లగొండ జిల్లాలో మాత్రమే 32 మండలాల్లో

మిగతా 2లో..



## ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆగిన నిర్మాణం వెంటనే చేపట్టాలి
- రైతులను మోసం చేసిన ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి నవంబర్ 4 (ప్రజా జ్యోతి): గత ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో

మిగతా 2లో..

## మల్లన్నా...!

- గిదైతే మంచి పద్ధతి కాదు
- ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి



మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచావు... ఎమ్మెల్సీ పదవి అనుభవిస్తున్నావ్... కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకుల మీద దుర్భాషలాడు తున్నావ్... ఇది అయితే మంచి పద్ధతి కాదు అన్నారు తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి. సోమవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లెపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ

మిగతా 2లో..

## ప్రజలకు సేవ చేయటంలో పోలీస్ శాఖ ముందంజ

- జిల్లాలో ఫ్రెండ్లి పోలీస్ అమలు చేయాలి
- శాంతిభద్రతల అమలులో రాజీపడొద్దు
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్
- డిప్యూటీ సూపరిటీడెంట్ ఆప్ పోలీస్ కార్యాలయం ప్రారంభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి): ప్రజలకు సేవ చేయటంలో పోలీస్ శాఖ ముందంజలో ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో డీఎస్పీ కార్యాలయాన్ని ఐజి రమేష్ రెడ్డి,పోలీస్ హౌజింగ్ ఐ జి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్

మిగతా 2లో..



ప్రజాజ్యోతి



## ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఆగిపోవడంతో తిరిగి పనులు పున: ప్రారంభించాలని సోమవారం తుంగతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి గేటు ముందు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం లో గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం లో అప్పటి ఎమ్మెల్యే కిశోర్ ప్రతి పాదనలో 100 పడకల ఆసుపత్రి 45 కోట్ల రూపాయలతో మంజూరి చేసి అప్పటి



మంత్రులు హరీష్ రావు,జగదీష్ రెడ్డి గార్ల చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే హడాఉడిగా పనుల ప్రారంభం చేపట్టి ఆరంభ శూరత్వం లాగ చేసి మధ్య లోనే పనులు ఆపేశారని ఎద్దేవ చేశారు.

8 నెలలలైన తిరిగి పనులు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు.ఆసుపత్రి లో మందుల కొరత,డాక్టర్ల కొరత నివారించాలని,డిజిటల్ %ఇ% రే, అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో ఆగి పోవడం వలన ప్రజలు నిరాశకు గురవుతున్నారని అన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రోజులు గడుస్తున్న హామీలు అమలు చేయలేదని అన్నారు. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని రాష్ట్రంలో రైతులకు రైతుబంధు వద్దకు బోనస్ లేదు అని అన్నారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న ఇప్పటికి తూకాలు ప్రారంభం కాకపోవడంతో ఇదే అదునుగా దళారులు 30% వద్దు కొన్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగానీ రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి,కొండగడుపుల నాగయ్య, మల్యాల రాములు, తునికి లక్ష్మి,తూము బిక్షం,నరేష్, నాయక్. గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు,మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, పోలేపాక సోమయ్య, పుల్లూరు పరుశరాములు, యాదగిరి. గుండ్ల వెంకన్న, మాన్సింగ్ నాయక్, ఉప్పలయ్య,మహేందర్, జటంగి రవి, రవి నాయక్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నా...!

మొదటిపేజీ తరువాయి..

స్వీకారోత్సవం సందర్భంగా విచ్చేసిన ఆయన ఆదివారం మిర్యాలగూడ బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై ప్రస్తావించగా పై విధంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన గెలుపు కోసం తామందరం కలిసి పని చేశామని, ఏ ఒక్కరో ఓటు వేస్తే ప్రజా ప్రతినిధులుగా గెలవరని, అందరూ సమిష్టిగా ఎన్నుకుంటేనే చట్టసభలకు పోతామని గుర్తు చేశారు.

రాజకీయాలలో ఒక పార్టీలో ఉంటూ అదే పార్టీ పైన నాయకుల పైన బురద జల్లటం మంచి పద్ధతి కాదు అని హితవు పలికారు. ఈ వ్యాఖ్యలు కిందిస్థాయి కార్యకర్తల్లో అయోమయం, అసహనం తెప్పిస్తాయని పార్టీలో మంచి వాతావరణం దెబ్బతింటుందని ఇది మల్లన్న గుర్తించాలని కోరారు. పార్టీ అభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం



కృషి చేయాలని మల్లన్న ను రిక్వెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. మల్లన్న పై పార్టీ చర్యలు చేపడుతుందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఈ పరిణామాలపై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చూసుకుంటారని తెలిపారు.

ఆయన వెంట డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, రవితేజ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు డాక్టర్ సదానందం, ఆకారపు గోపాల్,తదితరులు ఉన్నారు.



## ప్రజలకు సేవ చేయటంలో పోలీస్ శాఖ ముందంజ

మొదటిపేజీ తరువాయి..

తేజస్ నందులాల్ పవార్,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి కి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికారు.తదుపరి మంత్రి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 70 లక్షల రూపాయలు పోలీస్ హౌజింగ్ శాఖ నుండి,20 లక్షల రూపాయలు పంచాయతీ రాజ్ శాఖ నుండి నిధులు సమాకుర్చడం జరిగిందని,తన చేతులు మీదుగా కార్యాలయం ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ఫ్రెండ్లి పోలీస్ అమలు చేయాలని సూచించారు.పోలీస్ శాఖ క్రమశిక్షణ కలిగిన శాఖ అని వృత్తి నిర్వహణలో ఎంతోమందికి సేవలు చేయడంలో పోలీస్ వారు ముందుంటున్నారని కొనియాడారు.సమాజంలో శాంతిభద్రతల రక్షణలో పోలీసు సిబ్బంది పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు శ్రమిస్తున్నారని రాష్ట్ర పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.దేశంలోనే తెలంగాణ పోలీసు ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు.రాష్ట్రంలో పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదు- పాయాలని ఏర్పాటు చేయడంలో నిధులు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి తో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ పోలీస్ స్టేషన్లు అనంతగిరి,చింతలపాలెం, పాలకీడు,మద్దిరాల,నాగారం పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు.రాష్ట్రంలో పోలీస్ భవనాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ సొసైటి కృషి చేస్తున్నది అని తెలిపినారు.పోలీస్ హౌసింగ్ సొసైటీ ఉత్తమంగా పనిచేయడానికి ఆర్థిక సదుపాయాలు కల్పించడానికి నిధులు ఇప్పిస్తామని తెలిపారు.సర్వమత ప్రార్థనలు నిర్వహించి నూతన కార్యాలయం నందు డి.ఎస్.పి రవి ని చైర్ నందు కూర్చోబెట్టి పుష్పగుచ్చం ఇచ్చి మంత్రి అధికారులు శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు,జనార్ధన్ రెడ్డి,డీఎస్పీ లు రవి,శ్రీధర్ రెడ్డి,సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఛైర్మెన్ వేణారెడ్డి,సూర్యాపేట డివిజన్ సి ఐ లు,ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై దృష్టి కేంద్రీకరించాలి

మొదటిపేజీ తరువాయి..

పథకాలపై జిల్లా అధికారులు మొదలుకొని, గ్రామస్థాయి వరకు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నదని, సంబంధిత శాఖల అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరో కార్యక్రమం సామాజిక, ఆర్థిక, విద్య,రాజకీయ, కుల సర్వే అతిముఖ్యమైందని, ఈ సర్వే కేవలం సమాచార సేకరణకు మాత్రమే ఉద్దేశించిందని ఆమె స్పష్టం చేశారు. ఈ సర్వేలో భాగంగా ఈనెల 6 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకుగాను జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా తయారు అనంతరం ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య సంస్థలు కాకుండా మనుషులు నివసిస్తున్న అన్ని ఇండ్లకు వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించాలని, వివరాల సేకరణ అనంతరం ఆ ఇంటికి స్టీకర్ ను అతికించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక,విద్య, రాజకీయ, కుల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం



అవసరమని, 100 శాతం చిత్తశుద్ధితో సర్వేను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కాగా ఈ సోమవారం 45 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం పింఛన్లు, విద్య ,ఉపాది,వ్యక్తిగత అంశాలు, తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ఉన్నారు.

## పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

పెన్ పహాడ్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో మండల పశు వు వైద్యాధికారి డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల క్యాంపులో భాగంగా గాజుల మల్కాపురం గ్రామంలో గాలి కుంటు పశువుల చర్మంపై నల్లని మచ్చలు రాకుండా నివారించడం కొరకు సోమవారం గ్రామములో పశువులకు గేదలకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేయటం జరిగినదని మండల పశువైద్యాధికారి డాక్టర్



వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి, సిబ్బంది, గోపాల మిత్రలు మాతంగి సైదులు ,దూదిపాల నగేష్, మహమ్మద్ అలీ, రైతులు పాల్గొన్నారు.

# సర్వేకు ఉపాధ్యాయులు సిద్ధం!!

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుంచి నిర్వహించ తలపెట్టనున్న కులగణన సర్వేకు ఉపాధ్యాయులను జిల్లా అధికారులు సమయాత్తం చేస్తున్నారు. ఈ కులగణన సర్వేకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలాని 72మండలాల్లో 2,670 పాఠశాలలు ఉండగా నల్లగొండ జిల్లాలో మాత్రమే 32 మండలాల్లో 1,483పాఠశాలలు,సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 612 పాఠశాలలు,యాదాద్రి జిల్లాలో 17మండలాల్లో 575 పాఠశాలలకు గాను నిడమనూరు మండల పరిధిలోని 34 ప్రాథమిక పాఠశాలలు 64మంది ఎస్జీటీ లు,5గురు హెచ్ ఎం లు 72మంది ,20మంది పంచాయతీ కార్యదర్శుల,మంది 94ఉపాధ్యాయలు పాల్గొననున్నారు.మొత్తం మూడు వారాల పాటు ఈ సర్వే జరగనుంది. జిల్లా కలెక్టర్ నుంచి ఇప్పటికే వెళ్లిన ఉపాధ్యాయుల జాబితా ఆధారంగా ఎంఈవో లావూరి వెంకట్ లో నేతృత్వంలో వారికి పకడ్బందీగా శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ట్రైనింగ్ పూర్తి చేయగా.. నేడు మరో కొన్ని మండలాలకు చెందిన టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 5వ తేదీలోపు అన్ని శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసి.. 6వ తేదీన నుంచి జిల్లాలో 2,670 పాఠశాలలకు గాను నిడమనూరు మండల పరిధిలోని 34 ప్రాథమిక పాఠశాలలో నమోదు జరుగుతున్నది. మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు .

## ధర్మ యుద్ధ సన్నాహాక సదస్సుకు తరలిన మాదిగ దండోరా నాయకులు

ఆత్మకూర్ ఎం, నవంబర్ 4(ప్రజా జ్యోతి): ఆత్మకూరు మండలం నుంచి యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగే మాదిగల



ధర్మయుద్ధ సన్నాక సదస్సుకు ఆత్మకూర్ మండలం నుంచి బయలుదేరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోవడం వలన మాదిగలు ఉపకులాలు భర్తీ అవుతున్న ఉద్యోగాల్లో విద్య అవకాశాల్లో నష్ట పోతున్నాం అని యస్సీ వర్గీకరణ అయ్యేదాక పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ, యం ఆర్ పీ యస్, యం ఎస్ ఎఫ్ నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ మందుల లింగ స్వామి పందుల భిక్షపతి గజ్జెల్లి పవన్ శేఖర్ మత్స్యగిరి నవీన్ రాజు కిష్టయ్య స్వామి సాయి వినయ్ మధు గడ్డం గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు

### భక్తులతో నిండిన శైవ క్షేత్రాలు

హుజూర్ నగర్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి) స్థానిక శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస పూజలు సోమవారం ఘనంగా ప్రారంభమైనాయి. తెల్ల వారు



జామున మూడు గంటల నుండే భక్తులు క్యూ లైన్ లలో ఉండి స్వామిని దర్శించుకున్నారు. ప్రధాన దేవాలయాన్ని పూలతో,విద్యుత్ దీపాలతో,మామిడి తోరణాలతో అలంకరించారు. తెల్లవారుజామున మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి స్వామి వారిని సుందరంగా అలంకరించారు. సాయంత్రం లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం, పల్లకి సేవ చేశారు. కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించడానికి బారులు తీరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అర్చకులు రెంటాల రవి శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ, కీత మల్లికార్జున్, చిన్నం సురేష్, శ్రీనివాస్ రెడ్డి,అరవింద్ రెడ్డి,క్రాంతి రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ టౌన్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు.సోమవారం పాఠశాల ఆవరణలో ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారికున్న నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.పోటీల్లో విద్యార్థులు గెలిచేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు అక్షయ్,సాదిక్,హరీష్ కుమార్,ప్రవళిక, విగ్నేశ్వర చారి లు గోల్డ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, బాల సాహిత్య పుస్తక, కథా రచయిత ఎం. జానకిరామ్ పాఠశాల ఉ



పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగలను అవమానించిన వంగవీటి రామారావు పదవిని నుంచి తప్పుకోవాలి

కోదాడ టౌన్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): మాదిగలపై అనుచిత వాక్యలు చేసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ






పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్లో రామారావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

కొమరబండలో వంగవీటి రామారావు రెండు రోజుల క్రితం ఓ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో మాదిగలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. తాను ఎంపీపీగా ఉన్న సమయంలో మాదిగలకు చదువు లేదు కాబట్టి ఉద్యోగాలను మాల కులస్తులకు ఇచ్చినట్లు మాట్లాడినట్లు తెలిపారు. మాదిగలకు చదువులేదని, అర్హతలేదని మాదిగ కులాన్ని అవమానించినట్లు ఆరోపించారు.తన హయాంలో మాలలకి తానే అన్ని ఉద్యోగాలు ఇచ్చినట్లు ఒప్పుకుని మాదిగలకు అన్యాయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో రెండుకులాల మధ్య గొడవలు అయ్యేలా ఉన్నాయి. కొమరబండ మాదిగ జాతి మనోభావాలు దెబ్బ తినడంతో ఈరోజు కోదాడలో రంగా థియేటర్ సెంటర్లో వంగవీటి రామారావు యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. రామారావుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు, అతని హయాంలో ఇప్పించినటువంటి ఉద్యోగాలు ఏవైతే ఉన్నాయో వాటిపైన దర్యాప్తు జరిపించాలని కోరారు. ర్యాలీ అనంతరం కోదాడ డిఎస్పీ గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్ లో కూడా దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ పెద్ద దేవపంగు ప్రసాద్ మత్స్య శాఖ వైస్ చైర్మన్ దేవపొంగు ముత్తయ్య, సూరపల్లి నరేష్, జై భీమ్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ దేవపొంగు వికిల్, గోవింద నవీన్, గుండెపొంగు గోపి, హుషాన్, భాగ్యరాజు, నాగార్జున, అనిల్, అశోక్, రవి, గోపి, నవీన్, దేవపంగు ప్రశాంత్, కాంతారావు . సతీష్. పాల్గొనటం జరిగింది.

## వంద సంవత్సరాల వసంతోత్సవాన్ని వాడవాడల నిర్వహిద్దాం

### -ఈ నెల 9న హుజూర్ నగర్ లో సిపిఐ 100 సంవత్సరాల వేడుక ర్యాలీ

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): వంద సంవత్సరాల సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిద్దామని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో మామిడి వెంకయ్య అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పోరాడుతూ సిపిఐ విజయవంతంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. దేశ చరిత్రలో కమ్యూనిస్టులు లేకుండా ఏ పోరాటం జరగలేదని, ప్రజా సమస్యలే అజెండాగా పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. తెలంగాణలో సిపిఐ ది మొదటినుండి క్రియాశీలకమైన పాత్ర అని తెలిపారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి ఈనాటి తెలంగాణ ఉద్యమం వరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 9న హుజూర్ నగర్ లో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, గుండా




రమేష్, జక్కుల రమేష్, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, పొనుగుపాటి వాసుదేవరావు, సుందరి పద్మ, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.

నాగారం, నవంబర్ 4 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పనిగిరి గ్రామంలో బెల్లంకొండ నరసింహ సోమవారం అనారోగ్యంతో మరణించగా పనిగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు



లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి. దేవదాయ శాఖ అధ్యక్షులు లక్ష్మీకాంత్. మాజి గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్. కాంగ్రెస్ నాయకులు జాన్ వెస్లీ. రవి. కల్లెట్లపల్లి రమేష్. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## అనుభూతులు పంచుకున్నారు..!

నార్కట్ పల్లి అక్టోబర్ 4( ప్రజా జ్యోతి) పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2007/ 2008 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సమావేశ నిర్వహించి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు. తమకు విద్య నేర్పిన మామిండ్ల సత్తిరెడ్డి, మోదుగ వీరారెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాసులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న స్వామికి, వరలక్ష్మికి తోటి స్నేహితులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఉపాధ్యాయుడు వీరారెడ్డి రూ. 3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇరువురికి టీచర్ సత్తిరెడ్డి వరలక్ష్మికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దామెర నవీన్, కొత్త దుర్గయ్య, మెరుగు శ్రవణ్ కుమార్, సురిగి కృష్ణ, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్

నేరేడుచర్ల,నవంబర్ 04(ప్రజా జ్యోతి): మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్మన్



ప్రకాష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణం రామాపురం రోడ్డులో మాలోతు రోజా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అంబికా టైలరింగ్ అండ్ రెడీమేడ్ గార్మెంట్స్ ను ఎస్సై రవీందర్ నాయక్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో సగ భాగస్వామ్యం కోరుకునే మహిళలు వ్యాపార రంగంలో కూడా రాణించి మారుతున్న ఫ్యాషన్ కు అనుగుణంగా టైలరింగ్,ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ డిజైన్ ల వ్యాపారాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, వ్యాపారంలో ఎలా రాణించాలనే దానిపై ఎప్పటికప్పుడూ సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు.స్థిరమైన ఫ్యాషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఫ్యాషన్ డిజైనర్లందరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జాన్ పహాడ్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్,నగేష్,రమావత్ నర్రి నాయక్,కిషన్,భరత్,నాని, సందీప్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) రాంబాబు

సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 04(ప్రజాజ్యోతి): ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) పి.రాంబాబు అధికారులను ఆదేచించారు.



సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు.ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులనుపరిష్కరించాలని,తదుపరి వచ్చే వారం నిర్వహించు ప్రజావాణిలో అట్టి దరఖాస్తుల స్థితిగతులను వివరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం ని తరలించాలని సూచించారు.ప్రజావాణి లో భూ సమస్యలపై 16 దరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ 4,డి.ఆర్.డి.ఓ 6,డిపిఓ 1,డిఏఓ 7,ఇతర శాఖలకు సంబంధించి 24, మొత్తం 58 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్ డి ఓ అప్పారావు,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సంక్షేమ అధికారులు శంకర్,లత,బి.సి.వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మజ,డిపిఓ నారాయణ రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తా

### తాటిపాములలో 60 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్లకు డ్రైనేజీలకు శంకుస్థాపన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి నవంబర్ 4 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల పరిధి లో తాటిపాముల గ్రామం లో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు 60 లక్షల రూపాయలతో తుంగతుర్తి శాసనసభ్యుడు మండల సామేలు శంకుస్థాపన చేశారు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లోని అభివృద్ధి చేయడమే ఆ దేహం తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ ఇంటిగ్రేడ్ స్కూలుకు 300 రైతు రుణమాఫీ 400 కోట్ల రూపాయలు మంజూరయ్యా అని ఆయన చెప్పారు తాటిపాల గ్రామంలోని నేటి వర్గాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు పేద విద్యార్థుల కోసం రైతుల కోసం కార్మికుల కోసం అందరికీ అండగా ఉంటానని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జూమ్ లాల్ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు నానికృష్ణ పట్టణ శాఖ అధ్యక్షుడు వీరేశ ఎర్రగా యాదగిరి యమ గాని సుదర్శన్ తాటిపావళి నరసింహ బోనాసి పరశు రాములు మహేష్ రాజుపొట్టి సురేష్ బాకి రమేష్ పులిమామిడి యాదగిరి ఎర్ర నరేష్ శ్రీకాంత్ నాయి నరసింహ తదితరులు పాల్గొన్నారు



# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## వ్యక్తిగత ఫోటోలను డీపీ గా పెట్టుకోవద్దు

## ఎస్ఐ చలికంటి నరేష్

గరిడేపల్లి,నవంబర్ 04(ప్రజా జ్యోతి): డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై చలికంటి




నరేష్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో డ్రగ్స్,సైబర్ నేరాలు,గంజాయి, మత్తు పదార్థాలు,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు, గంజాయి,డ్రగ్స్,మత్తు పదార్థాలు,గుట్కాలపై పటిష్టంగా పని చేస్తున్నామన్నారు.రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని,ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని,అతివేగంగా ప్రయాణించి ప్రమాదాలకు గురికావద్దన్నారు.సైబర్ మోసగాళ్ళ వలలో పడి మోసాలకు గురి కావద్దన్నారు. బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి లు ఇతరులకు తెలపవద్దన్నారు. ఇతరులు డబ్బు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు.యువత చెడు వ్యసనాల బారిన పడకుండా గంజాయి మత్తుమందులకు దూరంగా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కాలంలో మూఢనమ్మకాలు నమ్మకూడదని తెలియజేశారు అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను %ఖూ% లుగా పెట్టుకోవద్దన్నారు. గంజాయి,మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం పోలీసు కళాబృందంతో చక్కటి సాంస్కృతిక పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం కానిస్టేబుల్ వేంకటేశ్వర్లు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపయ్య, గురలింగం,క్రిష్ణ,నాగార్జున గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే:

తిరుమలగిరి నవంబర్ 4 (ప్రజా జ్యోతి):
తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పత్తి తేమ 8 శాతం నుండి12 శాతంలోపు ఉండే విధంగా చూసుకుంటూ దళారులను నమ్మి పత్తి అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం మద్దతు ధర 7521 పొందవలసిందిగా రైతు సోదరులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ సిసిఐ తిరుమలగిరి సెంటర్ ఇంచార్జ్ బైలాల్ గిరీష్ మార్కెట్ కార్యదర్శి డి శ్రీధర్ మిల్లు యాజమాన్యం మార్కెట్ సిబ్బంది రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ నారాయణరావును పరామర్శించిన మాజీమంత్రి జానారెడ్డి

చిలుకూరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):
చిలుకూరు గ్రామం కు చెందిన మాజీ ఎంపీపీ, స్వాతంత్ర సమ-రయోధుడు దొడ్డ నారాయణరావును సోమవారం మాజీ మంత్రి



జానారెడ్డి పరామర్శించారు. నారాయణరావు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. నేటి తరానికి ఆదర్శప్రాయుడు దొడ్డ నారాయణరావు అని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కంటే సమాజ శ్రేయస్సు కోసం పోరాడిన మహనీయులు నారాయణరావు అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి అన్నలేని కృషి చేసిన వ్యక్తి నారాయణరావు అని అలాంటి వ్యక్తులు అడుగుజాడల్లో నడవాలని అన్నారు. నారాయణరావుతో ఆనాటి రాజకీయ ప్రస్తావనాలను కొద్దిసేపు చర్చించారు. నారాయణరావు సతీమణి సక్కుబాయి మరణం బాధాకరం అని అన్నారు. ఆయన వెంట నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, వరప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన డేడికేషన్ కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### – బిసి సంఘం నేత జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ):
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్



కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా హైకోర్టు ఆదేశాల ప్రకారం బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు చేయడం నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధిని మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జరిగే సమగ్ర కుల గణన సర్వేలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జాజుల బీసీ సమాజానికి పిలుపునిచ్చారు.

# సర్పంచుల అక్రమ అరెస్టులు సరికాదు

### సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### – మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల అక్రమ అరెస్టులు సరికాదు అని ప్రభుత్వం వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి అన్నారు. సోమవారం రోజున తలపెట్టిన చలో హైదరాబాద్ సర్పంచుల పోరుబాట కార్యమానికి వెళ్లకుండా హైదరాబాద్లో సర్పంచులను అరెస్టు చేసి వివిధ స్టేషన్లకు నిర్బంధించడం జరిగింది. ఇందులో భాగంగా పోచంపల్లి సర్పంచులను బేగం బజార్ లోని షాహీ నాయత్ గంజ్ పోలిస్టేషన్ కు తరలించడం జరిగింది. వరంగల్, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల సర్పంచులు ఈ స్టేషన్లో ఉండడం జరిగింది. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో శాంతియుతమైన డిమాండ్లను నెరవేర్చడానికి శాంతియుతమైన పద్ధతిలో ధర్నాలు చేసి నిరసనలు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ ప్రతి చిన్న విషయానికి అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వంలోనే కొనసాగుతుంది. ఏది ఏమైనా ఎన్ని అరెస్టులు చేసినా అక్రమ కేసులు పెట్టిన మా పెండింగ్ బిల్లులు చెల్లించేంతవరకు మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అన్నారు. పెండింగ్ బిల్లు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. వీరిలో కప్రయపలి మాజీ సర్పంచ్ గోడళ్ల ప్రభాకర్



పెద్దరావులపల్లి మాజీ సర్పంచ్ మట్ట బలమని సుదర్శన్ పెద్దగూడెం సర్పంచ్ మన్నే పద్మారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు.

## శ్రీ స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కి అంగరంగ వైభవంగా తోమాల సేవ

### స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి గోదానం

యాదాద్రి భువనగిరి నవంబర్ 04(ప్రజా జ్యోతి)
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయణం, శరత్ ఋతువు, కార్తీక మాసం ,శుక్ల పక్షము చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు



సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ స్వామివారికి ముప్పది మూడు కోట్ల దేవతలు మరియు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గౌప్రుష్ట దర్శనం చేయించారు. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన కోసం ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్పమాలలను పట్టు పితంబరములను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకోని వచ్చి శ్రీ స్వామి వారికి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది

7 గంటలకు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని వేయి నామాలతో స్తుతిస్తూ సహస్రనామార్చన సేవను విశేషముగా నిర్వహించారు.

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈరోజు సికింద్రాబాద్ వాస్తవ్యులు శ్రీ లింగ వీర వెంకట శివకుమార్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి కార్తిక సోమవారం సందర్భంగా గోదానం చేయడం జరిగింది. స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి



శ్రీవారి వైభవోత్సవ మండపంలో అర్చక స్వాములు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో జరుగుతున్న నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా శ్రీవారి అన్న ప్రసాద మండపంలో సుమారు 3000 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీపాల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ): నిడమనూరు మండలానికి చెందిన వ్యక్తి మిర్యాలగూడలో అదృష్టమైనట్లు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున తెలిపారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ నిడమనూరు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన నూనె వెంకన్న వారం రోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో ఉంటున్న తన సోదరి ఇంటికి వచ్చాడని, గత నెల 31 వ తారీఖున తిరిగి గ్రామానికి వెళుతున్నాను అంటూ బయలుదేరిన వ్యక్తి గ్రామానికి చేరుకోలేదని, ఎటో వెళ్లిపోయాడు అంటూ అతని భార్య కల్పనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతని ఆ చెక్కి తెలిసిన వారు టూ టౌన్ సిఐ ఫోన్ నెంబర్ 8712670150,ఎస్ ఐ నెంబర్ 9966498185 లకు సమాచారం అందించాలని కోరారు.

## ఈనెల 16.17న జరిగే గ్రామీణ వారోత్సవాల క్రీడలను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ ఎం నవంబర్ 4 (ప్రజా జ్యోతి)
ఈనెల 16. 17 తేదీలలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 16వ గ్రామీణ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈషా ఫౌండేషన్ సభ్యులు



శశాంక్.కృష్ణవేణి కోరారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫౌండేషన్ వారోత్సవాల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారోత్సవాలు క్రీడల్లో భాగంగా పురుషులకు వాలీబాల్.మహిళలకు త్రోబాల్ పోటీల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం వాలంటీర్లు అరుణ శ్యామల శ్రీలత సరిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గెజిట్ అధికారుల సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్



కోదాడ టౌన్, నవంబర్ 4( ప్రజా జ్యోతి):
జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా కోడి రెక్క నాగేందర్ ఎన్నిక కావడం అభినందనీయమని ఎక్సైస్ సీఐ ఎం శంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలో వాణిజ్య పన్నుల శాఖ లో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న కోడిరెక్క నాగేందర్ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా సాయి మందిర వార్షికోత్సవ వేడుకలు

నడిగూడెం, నవంబర్ 4, ప్రజా జ్యోతి:
నడిగూడెంలోని శిరిడి సాయిబాబా మందిరం 23 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి దేకోజామున కాకడ హారతి అనంతరం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 24 గంటల పాటు అఖండ సాయి నామ సంకీర్తన కార్యక్రమాన్ని సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎంవీ రమణారావులు ప్రారంభించారు ఏకాహం దాత వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులు మహేష్ ది వేల శ్రీనివాసరావు సూర్యప్రకాశరావు చిల్లంచర్ల సత్యనారాయణ బాలాజీ నాయక్ దయాకర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు మంగళవారం నిర్వహించే వార్షికోత్సవ వేడుకలు అభిషేకం ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.



# సమగ్ర సర్వే @ 75 ప్రశ్నలు

## కుటుంబ సర్వేకు సన్నద్ధం



- రేపటి నుండి ప్రారంభం
- ఎన్యూమరేటర్ సూపర్వైజర్ల నియామకం
- అధికారికంగా తేలనున్న జనాభా లెక్కలు
- ఒక్క కుటుంబం సర్వేకి 50 నిమిషాలు పట్టే అవకాశం

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లా అధికారులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణ చేపట్టనున్నారు. ఈ సేకరణకు సమగ్ర ఇంటింటి సర్వేకు అధికార యంత్రాంగం 6 తేదీ నుంచి ప్రజల ముందుకు రానుంది. సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఏం అడుగుతాడు. ఏం సమాధానం చెప్పాలి. ఏ పత్రాలు దగ్గర పెట్టుకోవాలి అన్న ప్రశ్నలు అందరి మదిలో మెదులవుతున్నాయి. ఆ సందేహాల నివృత్తి కోసం నల్లగొండ జిల్లా ప్రజల కోసం ప్రజా జ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

### ఉద్దేశం:

రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు, తెగలు, వెనకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక విద్య, ఉపాది, రాజకీయ అవకాశాలు మెరుగుపరచటానికి వారి సంఖ్య ఆధారంగా తగిన ప్రణాళిక తయారు చేసి అమలు చేయటానికి ఈ సర్వే ఉపయోగపడనుంది.

### 56 ప్రధానం.. 19 అనుబంధం:

సర్వేను ప్రశ్నావళి రూపంలో నిర్వహిస్తారు. ఇందుకు 56 ప్రధాన, 19 అనుబంధ కలిపి మొత్తం 75 ప్రశ్నలుంటాయి. పార్ట్–1, పార్ట్–2 కింద ఎనిమిది పేజీల్లో సమాచారం పూరిస్తారు. ఇందులో పార్ట్–1లో కుటుంబ యజమాని సభ్యుల వ్యక్తిగత వివరాలు, కింద సాధారణ విద్యా ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, రాజకీయ వలసల సమాచారం అడుగుతారు. పార్ట్–బి కింద కుటుంబ వివరాలు సేకరిస్తారు. ఇందులో 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు, మిగతా అనుబంధ ప్రశ్నలకు సమా దానం ఇవ్వాల్సి ఉంటుంది.

### వలసలు వెళ్లి ఉంటే..

కుటుంబీకుల్లో ఎవరైనా ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వలస వెళితే ఆ వివరాలు కూడా నమోదు చేస్తారు. వలస వెళ్లటానికి కారణం ఆరాతీస్తారు. ఫొటో తీయరు.. పత్రాలు తీసుకోరు.

సర్వే సందర్భంగా ఎలాంటి ఫొటోలూ తీయరు. పత్రాలు తీసు కోరు.. అందరూ ఉండాల్సిన అవసరం కూడా లేదు. కుటుంబ యజ మాని ఉ ఒడి ఆయా వివరాలను చెబితే సరి పోతుంది. ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు.

ఆస్తులు, అప్పుల సమాచారం...

గత ఐదేళ్లలో రుణాలు ఎందుకు తీసుకున్నారు. ఎక్కడి నుంచి రుణం పొందారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలా పాల్లో పాల్గొంటే ఆ వివరాలు తీసుకుంటారు. పశుసంపద సంఖ్యను సేకరిస్తారు. స్థిరాస్తి, చరాస్తి వివరాలతో పాటు రేషన్ కార్డు నంబర్, ఉంటే నివాస గృహ విస్తీర్ణం, చదరపు గజాల్లో నివాస రకం గదుల సంఖ్య, తాగునీటి వనరు, విద్యుత్తు సదుపాయం మరుగు దొడ్డి, వంట కోసం వినియోగించే ఇంధనం వంటి వివరాలు సేకరిస్తారు.

### ఇవి దగ్గర ఉంచుకోండి ...

ఆధార్ కార్డులు, రైతులయితే ఆదనంగా ధరణి పాసుపుస్తకాలు, రేషన్ కార్డు, ఇంటి పన్ను దగ్గర పెట్టుకుంటే ఎన్యూమరేటర్లు వచ్చినపుడు సులు వుగా సర్వే పూర్తవుతుంది.

### తెలుసుకునేవి ఇవి..

**కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, సంబంధం, మతం, సామాజిక వర్గం, వయసు, మాతృబాష, ఆధార్ కార్డ్ నంబర్, చరవాణి నంబర్, దివ్యాంగులైతే వైకల్యం, వైవాహికస్థితి ఆరా తీస్తారు.**

**విద్యా వివరాల కింద పాఠశాలలో చేరిన నాటికి వయస్సు, విద్యార్హత, ఏ మాధ్యమంలో చదివారు. బడి మానేస్తే ఆ వివరాలు చెప్పాల్సి ఉంటుంది.**

**ఉద్యోగ, ఉపాధి వివరాలు కింద వృత్తి/ఉద్యోగ/ఉపాధి సమాచారం. వార్షికాదాయం, ఒక వేళ వ్యాపారులైతే వార్షిక టర్నోవర్. సంప్రదాయ కులవృత్తులయితే వృతి కొనసాగిస్తున్నా? ఆదాయ పన్ను చెల్లింపుదారులా కాదా, బ్యాంకు ఖాతా ఉందా తదితరాలు తెలుసుకుంటారు.**

**భూమి వివరాలకు ధరణి పట్టానంబర్, భూముల వివరాలు తరి, మెట్ట, పడావు, వంటి భూమి రకం ఎకరాలు గుంటల రూపంలో ఎన్యురేటర్ కు చెప్పాల్సి ఉంటుంది. నీటి పారుదల వనరు. కౌలు భూమి సాగుచే స్తున్నట్లయితే సాగు విస్తీర్ణ వివరాలు సర్వేలో నమోదు చేసుకుంటారు.**

**ప్రజాప్రతినిధిగా సభ్యత్వం కింద ప్రస్తుతం/పూర్వం ఏ పదవిలో ఉన్నారు. పదవీ కాలం నామినేటేడ్ వివరాలు నమోదు చేస్తారు. ఈ ప్రశ్నావళి ప్రజాప్రతినిధులుగా పని చేసిన వారికి వర్తిస్తుంది.**

**విద్యా, ఉద్యోగ పరంగా రిజర్వేషన్ పొందినా గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాలు వివరాలు నమోదు చేస్తారు.**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ ధ్రువ పత్రాలు పొందారా డీనోటిఫై చేసిన సంచార/పాక్షిక సంచార తెగకు చెందిన సమాచారాన్ని అవును/కాదు రూపంలో నమోదు చేస్తారు.**

### నల్లగొండ జిల్లాలో...

నల్లగొండ జిల్లాలో 33 మండలాలు ఉ ఒడగా 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సర్వే చేసే కుటుంబాలు 2011 జనాభా లెక్కల ప్రకారం 4017 28 ఉన్నాయి. జనాభా విషయానికి వస్తే 16,18416 వుంది. కాగా నల్లగొండ జిల్లాలో సుమారు 4000 మంది ఎన్యూమరేటర్లను, 400 మంది సూపర్వైజర్లను నియమించారు. 175 మంది కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్, పది బ్లాక్ లకు ఒక సూపర్వైజర్ నియమించనున్నారు. కాగా 6 నుండి 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి కుటుంబ ప్రాధాన్యత క్రమ సంఖ్య కు స్టిక్కరింగ్ వేస్తారు. అనంతరం సుమారు 15 రోజుల పాటు సర్వే కొనసాగుతుంది. అయితే ఒక్క కుటుంబం సర్వే చేయడానికి సుమారు 50 నిమిషాల సమయం పట్టి అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

### ఇది జనగణన, కుల గణన కాదు: నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నల్గొండ, హాలియా మున్సిపాలిటీలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె వారికి పలు సలహాలు సూచనలు అందించారు. సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అలాగే సర్వే నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ఇది జనగణన అని కులగణన కాదని పేర్కొన్నారు.

ప్రజాజ్యోతి



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): ఇటీవల విద్యుత్ ఘాతంతో ఆలేరు మండలం సారాజిపేట గ్రామానికి చెందిన దూడల విజయ్ కుమార్ మరణించగా వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రగాఢ సానుభూతి




తెలియజేశారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ రామ్ నరసయ్య మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అందజేసిన రూ.5000 ఆర్థిక సాయం ను ఉదయ్ కుమార్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్, దూడల శ్రీధర్, లక్ష్మణ్, శ్రీను, స్వామి, రాంనర్సయ్య తదితరులు ఉన్నారు.

## పంచారామ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి):
పంచారామ క్షేత్రాలకు నల్గొండ నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు




హాలియా బస్టాండ్ కంట్రోలర్ సంపత్ కుమార్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పంచారామా క్షేత్రాల బస్సు సౌకర్యం వివరాల గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 3న 10న 17న డీలక్స్ బస్సు నల్గొండ నుండి రాత్రి 8గంటలకు బయల్దేరి పంచారామ క్షేత్రలు అమరావతి, బీమవరం,పాలకొల్లు,ద్రాక్షారామం సామర్ల కోట వెళ్ళనున్నట్లు తెలిపారు.పెద్దలకు రూ.2వేలు పిల్లలకు రూ.13వందలు ఛార్జి నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నరహరి,శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయం

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 04, (ప్రజాజ్యోతి):
సదర్ పండుగను రాష్ట్ర యాదవుల పండుగ గా గుర్తించిన తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని హాలియా మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్, మండల యాదవ సంఘం నాయకులు పగడాల సైదులు యాదవ్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యాదవులు సంస్కృతి, సంప్రదాయబద్ధంగా నిర్వహించే సదర్ పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించినందుకు చాలా సంతోషకరమని అన్నారు. సదర్ పండుగను యాదవులు గ్రామ గ్రామాన ఆనవాయితీతో కొనసాగించాలని తెలిపారు. అనంతరం సదర్ పండుగను అధికారికంగా గుర్తించినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బద్దెల వెంకన్న యాదవ్, సురిగే చిన్న లింగయ్య యాదవ్, బత్తుల సత్యానారాయణ, ఆకెనబోయిన రవి శంకర్,వెంకటేశ్వర్లు, సైదులు, అక్రమ్, వల్లపు నాగరాజు, వల్లపు నరేష్, బత్తుల శ్రీను యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర లేక రైతుల అరిగోస

### -మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):
అధికారుల అలసత్వం ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రైవేటు వ్యాపారుల చేతిలో నష్టపోయి అరిగోష పడుతున్నారని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం లింగగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, వ్యాపారులు కలిసి రైతులను మోసం చేస్తున్నారని, ఇప్పటివరకు ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని ధాన్యం కొనుగోలు మీద సమీక్షలు నిర్వహించకుండా ధాన్యం కొనుగోలు పై ఒక విధానం అంటూ లేకుండా అన్నదాతల గోసపుచ్చుకుంటున్నారని వాపోయారు. రైతులు మిల్లులలో అమ్ముకుంటున్న సన్న, దొడ్డు రకాల పచ్చి ధాన్యానికి సర్కార్ అందించే క్వింటాకు 500 రూపాయల బోనస్ ను వర్తింపజేయలేమని చెప్పటం రైతులను మోసగించడమే అన్నారు. ప్రభుత్వం సేకరించే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి 17% తేమ దాటితే కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే అన్ని రకాల ఏ గ్రేడ్, బి గ్రేడ్ ధాన్యానికి 500రూ ల బోనస్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇవ్వకుండా, రెండు లక్షల రుణమాఫీ చేయకుండా ఎన్నికల వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటి ఎగబెడుతుందన్నారు. మిర్యాలగూడలో రైతుల వద్ద నుండి మిల్లర్లు హమాలీల ఖర్చు కింద క్వింటాకు 6 రూపాయలు వసూలు చేస్తే, హుజూర్ నగర్ లో మిల్లర్లు 70 కేజీల బస్తాకు 12 రూపాయలు వసూలు చేస్తున్న అడిగే నాధుడే లేరన్నారు. వే బ్రిడ్జిల్లో (కాంటా ) మోసం శుతిమించిన తూనికల కొలతల తనిఖీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని, ఈ విభాగం జిల్లాలో అసలు పనిచేస్తుందా అని మండిపడ్డారు. అసలే అకాల వర్షాల వలన, అధిక పెట్టుబడులతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం కరోనా



కష్టకాలంలో కూడా కేంద్ర ప్రభుత్వం సహకరించినప్పటికీ ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుబంధు, రైతు బీమా అందించి ఆర్థికంగా రైతును ఆదుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, అద్దంకి సైదీశ్వరరావు, మండల నాయకులు షేక్ అలీ, కట్టా సతీష్,, కాసర్ల నాగేశ్వరరావు, మాడుగుల పరుశురాం, ఎండి మునీర్, ఎస్ డి ఇబ్రహీం, కట్టా శ్రీనివాస్, శాఖమూరి పాపారావు, ఎండి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లకు రంగం సిద్ధం

### చింతలపాలెం లో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

చింతలపాలెం నవంబర్ 4 (ప్రజా జ్యోతి) :- పత్తి రైతుకు మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని



ప్రారంభించామని సీసీఐ బ్రాంచ్ పత్తి కొనుగోలు అధికారి దినేష్ టెలి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో భారతమ్మ కాటన్ మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రం (సీసీఐ)ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ టెలి మాట్లాడుతూ సీసీఐ రైతుల నుంచి పత్తి మద్దతు ధర క్వింటాలు రూ.7,521కు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ పత్తి దిగుబడికి తేమ 8 శాతం నుంచి 12 శాతం మించకూడదని, అందువల్ల రైతులు తమ పత్తిని ఆరబెట్టి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కేవలం పని దినములలో పత్తి కొనుగోలు చేస్తామని, సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావచ్చని తెలిపారు. రైతులకు ఏదైనా సహాయం కావాలంటే సీసీఐ బ్రాంచ్ కార్యాలయం 0870-2565077 నంబరుకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి కె. శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది, భారతమ్మ కాటన్ మిల్ యజమాని రామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు ఇవ్వకపోగా మాజీ సర్పంచ్ ల అరెస్టులు

పెన్ పహాడ్ నవంబర్ 4(ప్రజా జ్యోతి):
పదవికాలంలో పల్లెలు అభివృద్ధి చేస్తే పెండింగ్ బిల్లులు ఇవ్వకపోగా మాజీ సర్పంచ్ లను అరెస్టులు చేస్తారా అని మాజీ సర్పంచ్ లు నేటి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర సర్పంచ్



ల సంఘం పిలుపుమేరకు హైదరాబాదులో పెద్దమ్మ గుడి వద్ద నిరసన కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచ్ లను సోమవారం పెన్ పహాడ్ పోలీస్ లు అరెస్ట్ చేశారు.

2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో వైకుంతధామాలు,డంపింగ్ యార్డులు,చెత్త తరలించేందుకు ట్రాక్టర్లు కొనుగోలు చేయడం,రైతు వేదికలు,పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాగణాలు, గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం,సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పల్లెలన్నీ పలు రకాలుగా అభివృద్ధి చేస్తే చేసినపనులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ప్రస్తుతప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి పదవీకాలం ముగిసి 11 నెలలు అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన డబ్బులు వడ్డీలకు తెచ్చి ఇబ్బందులకు గురై కొంతమంది సర్పంచ్ లు సూసైడ్ చేసుకునే పరిస్థితులు తలపిస్తున్నాయని సర్పంచ్ ల కుటుంబాలను కాపాడవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు దాటింది ఇంకా ఇప్పటికి కనీసం సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం ఒక్కసారి కూడా స్పందించలేదు సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇచ్చిన తర్వాతనే రాష్ట్రంలో గ్రామపంచాయతీ



ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు ప్రభుత్వం సర్పంచ్ లపై వివక్ష చూపొద్దని అన్నారు. సర్పంచ్ లను అరెస్టు చేయడం సమంజసం కాదని వారన్నారు. ముందస్తుగా మాజీ సర్పంచులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్టుగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆంగోత్ యాదగిరి నాయక్ తెలిపినారు. అరెస్ట్ అయిన వారిలో బిట్టు నాగేశ్వరరావు ,బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, నెమ్మాది నగేష్, కొండేటి రజిని సుధాకర్, భూక్య రవీందర్, బోలక బొబ్బయ్య, అంగోత్ సైదా నాయక్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు ఉన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 05 నవంబర్ 2024

# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

ఆత్మకూర్ ఎం నవంబర్ 4(ప్రజా జ్యోతి) :
యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని స్థానిక ఎస్సై కిష్టయ్య అన్నారు మండల కేంద్రంలోని సోమవారం అంగడి వద్ద సైబర్ నెలలపై మత్తు పదార్థాలపై అదే విధంగా దొంగతనాల పై ప్రజలకు అవగాహన



కల్పించారు మత్తు పదార్థాలకు పై అదే విధంగా మూఢనమ్మకాల దొంగతనాలపై యువతకు ప్రజలకు అవగాహన తెలియపరచారు. సైబర్ నేరాలపై మత్తు పదార్థాలపై అవగాహన ఉండాలని ఊర్లో అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించినచో వెంటనే 100 కు డయల్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల వెంటనే 1930 కి ఫోన్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అదేవిధంగా గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## నాగుల చవితి వేడుకలు ముస్తాబైన నాగన్న గుడి

నడిగూడెం, నవంబర్ 4, ప్రజా జ్యోతి:
మహిళ లు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొనే నాగుల చవితి



వేడుకలకు మండలంలోని రామపురం గ్రామనికి చెందిన తోడేటి వెంకటేశ్వర్లు పొలం లో వెలిసిన నాగన్న గుడి కి రంగులు వేసి నాగుల చవితి వేడుకలు ముస్తాబు చేశారు.ఈ గుడి వద్ద పూజలు చేయడానికి అనేక గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళ భక్తులు హాజరు అవుతారని తెలుస్తుంది. ఇక్కడ కి వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బంది లేకుండా గుడి పరిసరాలు శుభ్రం చేశారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 04, (ప్రజాజ్యోతి):
పాఠశాల దశలో ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, శాస్త్రీయ పరిజ్ఞానం వైపు పయనించేందుకు చెకుముకి పరీక్ష ఎంతో దోహద పడతాయని మండల విద్యాధికారి కోనమంచిలి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల మానవ వనరుల కేంద్రంలో జిల్లా జెవివి నాయకులతో కలసి గోడ పత్రిక కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని వాటి పట్ల ఇటువంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జెవివి నాయకులు, చెకుముకి నల్లగొండ జిల్లా కన్వీనర్ వంగూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 7 తేదీన పాఠశాల స్థాయిలో ఆయా పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. మండల స్థాయి ఈ నెల 21తేదీన, జిల్లా స్థాయి నవంబర్ 28 న ఉ ంటుందని తెలిపారు. పరీక్ష పత్రాల మరిన్ని వివరాలకు 9014966743 నెంబర్ ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జెవివి మండల నాయకులు జానకిరాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జనని సత్యం సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులు అందజేత

ఆలేరు, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి మండల విద్యాధికారిని వరలక్ష్మి ప్రతిభ పురస్కార అవార్డులు అందజేశారు. మొదటి బహుమతి జయంతి స్కూల్ చెందిన బూడిద శ్రీ వర్షిని, రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన %శ్రీ% మంగళపల్లి అఖిల, మూడవ బహుమతి ఏకశిలా హైస్కూల్ కు చెందిన ఎం మేఘన అందుకోగా, ప్రత్యేక బహుమతులు శ్రీ రామకృష్ణ గురుకుల విద్యాలయానికి చెందిన బాల శ్రీదేవి, ఎవరెస్టు హైస్కూల్ కు చెందిన బి అక్షర లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అధ్యక్షుడు పేరు ఆనంద్, సమితి ఫౌండర్ చైర్మన్ మైదాన్ భాస్కర్, కన్వీనర్ కే కమలాకర్, సభ్యులు జూకంటి సిద్ధులు, జూకంటి సంపత్, మద్దూరి శ్రీకాంత్, ఆలేటి శ్రీకాంత్ తదితరులున్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శారాజిపేట జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు

ఆలేరు, నంబరు 4 (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం శారాజ్పేట జిల్లా




పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జ్యోతి రాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు గడసంతల మధుసూదన్ గౌడ్ లు తెలిపారు. ఇటీవల ఆలేరులో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా 608వ క్రీడలు ఎస్ జి ఎఫ్ కబడ్డీ అండర్ 14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభను చూసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎనిమిదవ తరగతి చదువుతున్న దూడల అంజలి, ఐల అర్పిత లను సోమవారం వారు అభినందించారు. ఈనెల 7, 8,9వ తేదీలో తుర్కపల్లి మండలం మాదాపూర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు సంజీవరెడ్డి, రాజేశ్వరరావు, నసీరుద్దీన్, కాంతారావు, శ్రీనివాస్, కృపాకర్, రామచందర్, సంగీత, దయాకర్ విద్యార్థులను అభినందించారు.

# దర్మయుద్ధ మహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రాజపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి)
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ తో మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ కు సోమవారం రాజపేట నుండి బయలుదేరారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని , మాదిగల నోటికాడి ముద్దను లాగేస్తున్న మాదిగ నమ్మకద్రోహి రేవంత్ రెడ్డి అని ఆవేదన వ్యక్తం చేశారు. తరలి వెళ్లిన వారిలో రాజపేట మండల శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు, కోయ బాలరాజు, మండల నాయకులు గంధమల సురేష్, భూపతి బాలకిషన్, సిరిపంగ గణేష్, పాముకుంట గ్రామ శాఖ అధ్యక్షులు రఘుపతి నరేష్,ప్రధాన కార్యదర్శి వెంకటాపురం



ప్రవీణ్, బడే రజినీకాంత్, వెంకటాపురం శేఖర్,దుబ్బాసిదయాకర్ ప్రకాష్, దుబ్బాసి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు హేయనీయం

## హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 04, (ప్రజాజ్యోతి):
అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు హేయనీయమైనవని అలాంటి వ్యాఖ్యలను వెనకకు



తీసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం సదర్ పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించినందుకు యాదవులతో కలిసి అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తూన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉందన్నారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బీసీ గర్జన సభలో అధికార పార్టీ నాయకులను విమర్శించిన తీరు సరైంది కాదనీ మండిపడ్డారు. ఆయన గెలుపు కోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు అప్పుల పాలయ్యారన్నారనీ తెలిపారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేసి వదిలేసి వెళితే ఇక్కడి కార్యకర్తలు చమటోడ్చి ఓట్లు వేయించడానికి అహర్నిశలు కష్టపడ్డారనీ పేర్కొన్నారు. ఆరు నెలలలోనే కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అభాసుపాలు చేసే విధంగా విమర్శించడంలో అంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికార పార్టీ నాయకులను సామాజిక వర్గాల పరంగా విభజించి ఆయన చేసిన వ్యాఖ్యలు సరైన రీతిలో లేదన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడిన విధానం వల్ల బీసీలు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలు కుక్క తోకను పట్టుకొని గోదారి ఈదినట్లు ఉందన్నారు. వ్యాపార కేంద్రంగా ఉన్న మిర్యాలగూడలో బిసి సభ పెట్టడానికి కారణమేమిటో బిసి లు తెలుసుకోవాలనీ హితవు పలికారు. ఆరు నెలల్లో బీసీలకు మల్లన్న చేసిన సామాజిక కార్యక్రమాలు ఏమిటో తెలపాలన్నారు. త్రిపురారం మండలంలో బీసీ బిడ్డకు ఆపద వస్తే స్థానిక ఎంపీ రఘువీర్ రెడ్డి సుమారు అరకోటి రూపాయలు అందించి ప్రాణాలు కాపాడారనీ గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకుల పట్ల దుర్భాషలాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాటలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఆయన బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పగడాల సైదులు యాదవ్, బద్దెల వెంకన్న యాదవ్, సూరిగే లింగయ్య యాదవ్, అక్రం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి నమిలే కేదారి 50కిలోల బియ్యం సాయం.

రాజాపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి) రాజాపేట గ్రామంలో మ-రణించిన ఉప్పరి నర్సమ్మ కుటుంబానికి సోమవారం కాంగ్రెస్



నాయకుడు నమిలే కేదారి 50 కేజీల బియ్యం సయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌట్ అచ్చాలు, సున్నంబటి బాబు, కానుగంటి మధు, పిండి కూర చింటూ, బొ్రరారాములు, గౌటే మల్లేశం, ఉప్పరి భరత్, ఉప్పరి శంకరయ్య, ఉప్పరి సత్తయ్య, పంది బాలయ్య, చెరుకు కరుణాకర్, సున్నంబటి నరసయ్య, గొల్లన ప్రశాంత్, భాను, గణేష్, గౌటే భరత్, అవినాష్, పిండికూర మహేష్, గొల్లన ప్రవీణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొర్రీలు పెట్టకుండా ధాన్యం తీసుకోవాలి : చిగుళ్ల లింగం

రాజపేట నవంబర్ 4 ( ప్రజా జ్యోతి)
నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా వెంటనే తీసుకోవాలని వర్షాలు సూచన ఉన్న కారణంగా ఐకెపి అధికారులు



వెంటనే స్పందించి లారీల ద్వారా ధాన్యాన్ని తరలించాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. రాజపేట మండలం బేగంపేట గ్రామస్తుల రైతులు ఎదుర్కొంటున్న సమస్య వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో ఆరబెట్టి మ్యాచరు 15 రావాలని నిబంధన పెట్టారని, మండలంలో ఇంచుమించుగా అన్ని గ్రామాల ఐకెపి సెంటర్లలో ధాన్యం గలగల ఎండినట్టుగా రైతు సంఘం ప్రతినిధులను పరిశీలన చేయగా ఐకెపి సెంటర్ అధికారులు మ్యాచరు ఇంకా సరిగా లేదని కొర్రీలు పెడుతున్నారన్నారు. అకాల వర్షాలతో ఎండబెట్టిన ధాన్యం తడిసి ముద్దయి అవకాశాలున్నాయని సిపిఐ రైతు సంఘం ప్రతినిధి బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే రాజపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ,మూల అరుణాలు తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ కుటుంబానికి బసవరాజ్ గౌడ్ 50కిలోల బియ్యం సాయం

రాజాపేట, నవంబర్ 4 (ప్రజా జ్యోతి) :
రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్డే యాదమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండవుల బసవరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండవుల బసవరాజ్ గౌడ్ ను అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలు అభినందించారు.



# కుల గణనను వ్యతిరేకించే పార్టీలకు రాజకీయ సమాధి తప్పదు : జూకంటే

రాజాపేట, నవంబర్ 4 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రభుత్వం ఈనెల 6 నుండి 20వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ప్రకటించి కులగనలో భాగస్వామ్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కులగనణనను వ్యతిరేకించే పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి ఆయా పార్టీలను రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపడుతున్న చారిత్రాక నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలన్నారు. కులగణనలో భాగస్వామ్యం కావాలని బీసీలను చైతన్య పరుస్తూ 136 బిసికుల సంఘాలు, మేధావులు, విద్యార్థి, యువజనలు, ఉద్యోగులు ,మహిళలు భాగస్వామ్యం అయ్యేలా 15 రోజులపాటు అలంపూర్ నుండి అదిలాబాద్ వరకు కులగనన చైతన్య సదస్సులు నిర్వహించి కుల గణనలో లక్షలాదిమందిని భాగస్వామ్యం అయ్యేలా అవగాహన కల్పిస్తామన్నారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నావళిలో తలెత్తిన సమస్యలను నివృత్తి చేయడానికి రాష్ట్రస్థాయిలో నోడల్ ఏజెన్సీని నియమించి ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కులగనన ప్రక్రియ పూర్తయ్యే వరకు



బీసీ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కుల సంఘాల నేతలు వస్పరి సుధాకర్, బైరు పాండు, మాపు భాస్కర్, వస్పరి రవి, బాబు, సురేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డిఓ ను కలిసిన కొండమల్లేపల్లి మండల బంజారా సేవ సంఘం నాయకులు.

కొండమల్లేపల్లి, నవంబర్ 04, ప్రజాజ్యోతి:
కొండమల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు రామావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున దేవరకొండ డివిజన్ నూతన ఆర్డీఓ గా విచ్చేసిన రమణ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద



పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువగా వుండే ప్రాంతం కావడం బంజారాల అభివృద్ధికి సహకరించాలని, కొండమల్లేపల్లి పట్టణంలో నిర్మిచబోయే బంజారా భవన్ భవనానికి సహకారం అందించాలని కోరారు... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రామావత్ రవి నాయక్, భీమ్ సింగ్, రాములు, మధు, శ్రీను నాయక్, ఇతర సభ్యులు జేమ్లా నాయక్, వశ్రామ్, రామావత్ కృష్ణ నాయక్,రామావత్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు

పెన్ పహాడ్, నవంబర్ 4(ప్రజా జ్యోతి):
మండంల పరిధిలోని నాగులపహడ్ గ్రామంలో కాకతీయ రాజులు నిర్మించిన పురాతన శివాలయములో ధూపహాడ్ గ్రామ శివాలయంలో



శివనామస్మరణతో మార్మోగాయి. మండలంలోని పలు గ్రామాలలో శివాలయములలో వేద పండితులు ఇరువంటి చంద్రయ్య శాస్త్రి, వారణాసి భాస్కర్ శర్మ,శ్రీనివాస శాస్త్రీ. గిరి శాస్త్రి శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతాలచే రుద్రాభిషేకాలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఆలయాలకు వచ్చి కార్తీక దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు నిర్వహంచిన అనంతరం పరమశివుడిని దర్శించుకొన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ వివోఏగా పేర్ల గీత ఎన్నిక

పెన్ పహాడ్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన సమభావన





సంఘాల అధ్యక్షులు కలిసి సోమవారం గ్రామ వివోఏ (విలేజి ఆర్గనైజింగ్ అసిస్టెంట్) గా పేర్ల గీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీఎం అజయ్ నాయక్. శ్రీనిధి మేనేజర్ జ్యోతి తెలిపారు. గ్రామంలో 45 సమబావన సంఘాలు ఉండగా. సమావేశమునకు 35 సమభావన సంఘాల అధ్యక్షులు హాజరైనట్లు వారు తెలిపారు. వచ్చినవారు ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు రావి శైలజ, ఉపాధ్యక్షురాలు కంచర్ల లలిత, కార్యదర్శి రౌతు శాంతమ్మ, కోశాధికారి గుణగంటి చంద్రకళ,35 సమభావన సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

పెన్ పహాడ్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి):
మండలంలోని వివిధ గ్రామాలలో మండల పశువు వైద్యాధికారి డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల క్యాంపులో భాగంగా గాజుల మల్కాపురం గ్రామంలో గాలి కుంటు పశువుల చర్మంపై నల్లని మచ్చలు రాకుండా నివారించడం కొరకు సోమవారం గ్రామములో పశువులకు గేదలకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేయటం జరిగినదని మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి, సిబ్బంది, గోపాల మిత్రలు మాతంగి సైదులు ,దూదిపాల నగేష్, మహమ్మద్ అలీ, రైతులు పాల్గొన్నారు.



## అదుపు తప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

– డ్రైవర్ తో పాటు నలుగురు ప్రయాణికులకు గాయాలు

చౌటుప్పల్ నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ): ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన సోమవారం చౌటుప్పల్





మండలం బోర్రోల గూడెం సమీపంలో హైదరాబాద్ విజయవాడ రహదారిపై చోటుచేసుకుంది.ప్రయాణికులు,పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ కు 39 మంది ప్రయాణికులతో డ్రైవర్ జానయ్య బయలుదేరారు.మధ్యాహ్నం 1 గంట సమయంలో డ్రైవర్ బస్సును అతివేగంగా నడపటం తో అదుపుతప్పి బస్సు బోల్తా పడి ముళ్లపొదలోకి దూసుకుపోయింది.

బస్సు లో ఉన్న 39 మంది ప్రయాణికులలో డ్రైవర్ తో పాటు 4 గురి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న చౌటుప్పల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటనపై చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని వెల్లడించారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఎంజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటపల్లి నాగరాజు.

కోదాడ టౌన్, నవంబర్ 4( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణానికి చెందిన తోటపల్లి నాగరాజును మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎం జె ఎఫ్)జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూన్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదే రమేష్ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టులో ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన మరుక్షణంమే, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ.. అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.



ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎం.జె.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదే రమేష్ మరియు రాష్ట్ర నాయకులు మోలుగురి గోపి, పడిశాల రఘు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఎంజెఎఫ్ లక్ష్యమని ఈ నేపథ్యంలో ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ జర్నలిస్టులు అంత ఐక్యంగా ఉండి మందకృష్ణ మాదిగ నేతృతంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎఫ్ జిల్లా గౌరవ సలహాదారులు బంక వెంకట్ రత్నం, జిల్లా నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్, తమలపాకుల లక్ష్మీనారాయణ, చీమ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మగవాళ్లకు దీటుగా ఆడవాళ్లు అన్ని రంగాల్లో రానించాలి

### జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత

భువనగిరి నవంబర్ 4(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా,న్యాయ సేవ అధికార సంస్థ,మరియు,జిల్లా యంత్రాంగం,సంయుక్త ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన,రక్షణ,పునరా వాసం,అవగాహన,కార్యా చరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ,ఉన్నత పాఠశాల



మరియు కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యాక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత,మాట్లాడుతూ దేశం అంతటా బాల కార్మిక నిర్మూలనపై,అవగాహన కార్యక్రమాలు,బాల కార్మికుల గుర్తింపు,వారి రక్షణ మరియు పునరావాసంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు,ఇట్టి కార్యాక్రమాలపై సంబంధిత జిల్లా శాఖలతో సమావేశం,నిర్వహించి తగు సూచనలు చేసినట్లు తెలిపి బాల కార్మిక,నిషేధ చట్టం, శిక్షలు వాటి పర్యవసానంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి, పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ లీగల్ లీటరసీ క్లబ్ ను సందర్శించి చైతన్య వంతంగా ఈ క్లబ్ నిర్వహణకు విద్యార్థులకు తగు సూచనలు చేసారు.సి.డబ్ల్యూ.సి అధ్యక్షులు బి.జయశ్రీ మాట్లాడుతూ బాలలను పనికి వినియోగించినట్లయితే రేపటి సమాజానికి ద్రోహం చేసినట్లేనని,బడికి వెళ్ళాల్సిన బాలలను వివిధ రకాలుగా వినియోగిస్తూ మరియు బాల్య వివాహాలు కూడా చేయటం అనాగరికమని,ఇటువంటి వారిని చట్టం ఉపేక్షించదని తెలిపారు.భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి,హరినాథ్ మాట్లాడుతూ తమ న్యాయ వాదులు,న్యాయ సేవ సంస్థకు ప్యానల్ న్యాయ వాదులుగా న్యాయ సేవలను



అందచేస్తు న్నారని,బాల కార్మిక నిర్మూల నకు తమ న్యాయ వాదులు కూడా కృషి చేస్తున్నట్లు,ప్రతీ ఒక్కరు భారత రాజ్యాంగాన్ని అవగతం,చేసుకొని సమాజ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలనకు సంబంధిత శాఖల సమన్వ యముతో తగిన చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్ మాట్లా డుతూ,ఎంతో అభివృద్ధి చెందిన నేటి నాగరిక సమాజ ములో ఇంకా బాలల శ్రమను దోచుకుంటు,వారి ప్రగతిని శూన్యం చేయటం బాధా కరమని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి కళాశాలలో విద్యార్థులకు,చదువుతో పాటు వారి అభివృద్ధికి తోడ్పడే అన్ని క్రియాశీల కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సాహం అందచే స్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో న్యాయసహాయన్యాయవాదులు ఎస్.జైపాల్ శంకర్,పి.ఎల్. విలురాంబా యి శ్రీశైలం, ఉపాధ్యా యులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఏఐటీయూసీ

### ఘనంగా ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

గరిడేపల్లి,నవంబర్ 04(ప్రజా జ్యోతి): కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని రాష్ట్ర



కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం (దిడ్డి సత్యనారాయణ భవన్) లో ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు.ముందుగా జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందే ఏర్పడిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ)ఆనాటి నుండి నేటి వరకు,ఢిల్లీ నుంచి గల్లీ వరకు కార్మిక ప్రక్షాళన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే విమానయానం,అంతరిక్షం,ఎల్ఐసి పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రధాని అదాని,అంబానీలకు కొమ్ముకాస్తున్న మోడీకి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపై లాఠీచార్జి చేసి కేసులు




పెడుతుంటే వారికి మద్దతుగా 50 రోజుల పోరాటం నిర్వహించి కేసీఆర్ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టిన చరిత్ర ఏఐటీయుసీ దే అన్నారు.సంక్షేమ బోర్డులో కార్మికులకు నష్టపరిహారం అందేలా అధికారులపై పోరాటం చేసామన్నారు. ఏఐటియుసి చేస్తున్న పోరాటాలకి ఆకర్షితులై జిల్లాలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ,రెండవ ఏఎన్ఎంలు అన్ని రంగాల కార్మికులు చేరుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను,మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎడవల్లి వెంకటేశ్వర్లు, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు అప్పాచారి,ఏ తిరపయ్య,సిహెచ్ శ్రీను, ఏడుకొండలు,వెంకటేశ్వర్లు, సురేష్,నాగయ్య,రవి,దిద్ది,రమణమ్మ,బండ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై ప్రేమోన్మాది దాడి.. గాయాలతో యువతి ఆస్పత్రికి తరలింపు

మెదక్,నవంబర్4: ప్రేమించడం లేదని యువతిపై ఓ ప్రేమోన్మాది కత్తితో దాడికి దిగాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగింది. యువతిపై ప్రేమోన్మాది ఇక్కడే దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం యువతిని హైదరాబాద్‌కు తరలించారు. ఆమె ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసేందుకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన వ్యక్తి బెంగళూరుకు చెందిన యువకుడు చేతన్ అలియాస్ కిరణ్ అని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. దుండగుడి కోసం గాలిస్తున్నారు.

ప్రజాజ్యోతి



## ఈ నెల 6నుండి రెండు దశ లలో పకడ్బందీగా కులగణన సర్వే

### – సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ): ఈ నెల 6నుండి మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో




సమగ్ర సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వే రెండు దశలలో నిర్వహించనున్నామని స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల6 నుండి ఒక బ్లాక్ లోని ఇళ్ళను గుర్తించి ఈ నెల 9 నుండి ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారని తెలిపారు. సర్వే పకడ్బందీగా పారదర్శకంగా చేసేందుకు ఇప్పటికే అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సర్వేకు ప్రజలు కూడా సహకరించి అన్ని వివరాలు అందజేయాలని కోరారు.మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేస్తామన్నారు. నియామకానికి ఆయా కేటగిరీ వాళ్ళు నేటి నుండి 18 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్ల కు దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు.

## ప్రజల నుండి వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి నవంబర్ 04(ప్రజా జ్యోతి) ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలు





పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 ఆర్జీలను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 24, మున్సిపాలిటీ 5, జిల్లా పంచాయతీ అధికారి 5, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, సర్వే ల్యాండ్ రికార్డ్ 2, ఎక్సైజ్ శాఖ, సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, మైనింగ్ శాఖ, వైద్య శాఖ, హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్, పోలీస్ శాఖ, ఆర్టీసీ కి ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద పెద్ద దేవాలయాలకు దీటుగా బంగారు మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

### – నూతన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవంలో ఎంపి రఘువీర్, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### నూతన చైర్మన్ గా ధీరావత్ దస్రు

మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ): రానున్న రెండేళ్లలో పెద్ద పెద్ద దేవాలయాలకు దీటుగా కళ్ళపల్లి బంగారు మైసమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,









మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)లు అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన బంగారు మైసమ్మ తల్లి దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం గా, గిరిజనుల ఆరాధ్య దైవంగా ఉన్న కళ్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు హాజరవుతారని అన్నారు. ఇటీవల కాలంలో భక్తుల తాకిడి అధికమైందని, వారికి సరిపడా సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆలయ ఈవోకు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని కోరామని, త్వరలోనే ఇక్కడ పెద్ద ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ధీరవ దస్రు నాయక్ చైర్మన్ గా 14 మంది సభ్యులు జాను, అమ్మ,చిన్న సైదులు,లక్ష్మమ్మ, భోజ్య, మంగ్య, మంగ్త, సుధాకర్, బాలు, బహదూర్ , కిషన్, సైదా నాయక్ , ఎక్స్ అఫీషియో సభ్యుడిగా మాలు నాయక్ ల తో కూడిన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే కోరారు . జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, ధీరావత్ స్కైలాబ్ నాయక్,రవితేజ,ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, తాజామాజీ సర్పంచ్ లు మాలోతు జనార్ధన్, బంటు కిరణ్, చల్ల అంజిరెడ్డి, ఆడోత్ సైదా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,గాలం వెంకన్న యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలంపల్లి వసంత్ కుమార్,కందుల నరసింహారెడ్డి,ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలలో సిరులు కురవాలి

### జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:



మత్స్యకారుల కుటుంబాలలో సిరులు కురవాలని జిల్లా మత్స్యశాఖ అధికారిని చరిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. 2024 – 25 సంవత్సరానికి గాను నల్లగొండ జిల్లాలోని చర్లపల్లి లో గల భీమా సముద్రంలో 3.61 లక్షల ఉచిత చేప పిల్లలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు మత్స్యకారుల జీవనోపాధికి ఉపయోగపడతాయన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఏడాది భారీ వర్షాలకు జలాశయాలు, చెరువులు, నీటివనరులన్నీ జలకళ సంతరించుకున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు నిండుకుండలా మారిన వేళ అన్ని చెరువుల్లో చేపల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విన్నవించారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి గ్రామంలో ఎక్కడైతే చెరువులు ఉంటే అక్కడ ఉచిత చేపపిల్లల పంపిణీ చేయాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. అందులో భాగంగానే చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇది మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, ఏర్పుల రవి, మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక శాఖ కమిటీ చైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలో ఉంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తే సహించం...!

### - మల్లన్న వ్యాఖ్యల పై ఆగ్రహించిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 04,( ప్రజాజ్యోతి ): పార్టీలో ఉంటూ, పదవులను అనుభవిస్తూ పార్టీపై నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం



చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలం కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ గౌడ్,మాజీ ఎంపీపీ ఎస్కే జిందా, మాజీ ఎంపిటిసి బెజ్జంసాయి లు మాట్లాడుతూ ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర ముఖ్యమంత్రిని, మంత్రులను కులం పేరుతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం పై ఖండించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ గా గెలిచిన మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తూ పార్టీ నాయకులను విమర్శించడం సరికాదు అన్నారు. నీ గెలుపులో ఎమ్మెల్యే బీఎల్ ఆర్ పాత్ర విస్మరించి నేడు స్వలాబాల కోసం బీసీ కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి) :: సమగ్ర కుటుంబం సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు.సోమవారం హాలియా మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన



ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈనెల 6వ తేదీ నుండి చేపట్టనున్న సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వేను సమగ్రంగా ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని ఆమె చెప్పారు. సర్వే నిర్వహించే ముందు రోజు దండోరా వేయించి ప్రజలతో గ్రామాల్లో ఉండేలా చూసుకోవాలని సూచించారు.సర్వే చేసే సిబ్బంది ప్రభుత్వం ఇచ్చిన ప్రశ్నలకు ప్రజల నుంచి సరైన సమాధానం తీసుకోవాలని చెప్పారు.సర్వే ముందు రోజు దండోరా వేయించడం వల్ల ప్రజలు సిద్ధంగా ఉండి వారి సమాచారాన్ని ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.సర్వే చేసి ఉపాధ్యాయులకు సర్వే వారాలలోని ఖాళీలను ఏలా పూరించాలో కలెక్టర్ వివరించారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్ అందించాలని తెలిపారు.సర్వే చేసే సమయంలో ఎవరైనా అందుబాటులో లేకపోతే తిరిగి మరోసారి వెళ్లి ఆ సమాచారాన్ని తీసుకోవాలని కలెక్టర్ త్రిపాఠి చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బొల్లారం బిక్షపతి,సోమయ్య,అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఫలితంపై ఎంత శ్రద్ధ చూపిస్తారో,
దాన్ని పొందే పద్ధతుల్లోనూ
అంతే శ్రద్ధ పాటించాలి
- స్వామి వివేకానంద

## అడ్డగూడూర్ మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ను గృహ నిర్భంధం చేసిన పోలీస్ లు

### అక్రమ అరెస్ట్ తో మా సర్పంచ్ ల పోరాటం ఆపలేరన్న అడ్డగూడూర్ సర్పంచ్

అడ్డగూడూర్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం స్థానిక తాజా మాజీ సర్పంచ్ బాలెం ల త్రివేణి దుర్గయ్య ఈరోజు హైద్రాబాద్ లో రాష్ట్రమాజీ సర్పంచ్ ల ఫోరమ్ పిలుపు మేరకు సత్వర మే పెండింగ్ బిల్లులు ఇవ్వాలి అని తలపెట్టిన మహా ధర్నా కు బయలుదేరుతున్న సమయం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీస్ ల సహాయం తో మాజీ సర్పంచ్ ని తనను గృహనిర్బంధం చేశారు దీని పై మాజీ సర్పంచ్ త్రివేణి దుర్గయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం డబ్బులు ఇవ్వకుండా ఏ పని చెప్పిన అప్పులు తెచ్చి విధిదీపాలు, నీటి మోటార్స్ కాలిపోయిన, కొత్తవి, ట్రాక్టర్ డీజిల్, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠ ధమాలు, డంపింగ్ యార్డ్స్, సిమెంట్ రోడ్ లు, శానిటేషన్ పనులు, ఒక్కటి కాదు తెలంగాణ ప్రభుత్వానికి మచ్చ లేకుండా అప్పులు తెచ్చి అన్ని పనులు చేయిస్తే ఇప్పటి వరకు పెండింగ్ బిల్లు లు ఇవ్వడం లేదు కాగా అప్పులు తెచ్చిన సర్పంచ్ లు వడ్డీ లు కట్టలేక ఆత్మ హత్య లు చేసుకున్నారు అయినా ఈ ప్రభుత్వనికి సిత్త శుద్ధి లేదు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా రావాల్సిన డబ్బుల కోసం రాజ్యాంగ బద్దంగా సమ్మె చేస్తుంటే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ను వాడుకొని అక్రమ అరెస్ట్ లు చేస్తుంది ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు అనా పైసా తో సహా చెల్లించి స్థానిక సంస్థ ల ఎన్నికల కు వెళ్ళాలి, డబ్బులు చెల్లించకుంటే



సర్పంచ్ ల తడఖ ఏంటో చూపిస్తామని అడ్డగూడూర్ తాజా మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ప్రభుత్వన్ని హెచ్చరించారు

## ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి 50 వేలు ఆర్థిక సాయం అందించిన మిత్రులు

మిర్యాలగూడ,నవంబర్ 04, ( ప్రజాజ్యోతి ) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా



గాయపడి మృతి చెందిన మిర్యాలగూడ మండలం, అవంతిపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలబడ్డారు. సోమవారం నాగయ్య దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలగడప లో 1990-91 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగయ్య కుటుంబ సభ్యులని పరామర్శించి నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ జడ్పిటిసి మట్లపల్లి సైదులు యాదవ్, మంద సైదులు, ఆదిమల్ల లక్ష్మణ్, పూసపాటి శ్రీనివాస్, కందుల సైదులు, ఎండి షఫీ, కుక్కనూరి వెంకన్న , గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, ఇంద్రపల్లి ఆనంద్ బాబు, ఇంద్రపల్లి గురవయ్య, కోమటి శ్రీనివాస్, మాసనం శేఖర్, మంద వెంకటయ్య, నిమ్మల గురువయ్య, తదితరలు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు సకాలంలో అందించడం ద్వారా విద్యార్థుల జీవితాల్లో మార్పు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉ




అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్ లు అదే విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు. పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు



పకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్సి అభివృద్ధి శాఖ డిడి, జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కృష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.